## కొప్పుల ఈశ్వర్ పరామర్శ

నివాళులర్పిస్తున్న కొప్పుల ఈశ్వర్, పుట్ట మధూకర్

చెన్నూర్ రూరల్, ఏప్రిల్ 16 : చెన్నూర్ మండలం అంగరాజ్ పల్లి గ్రామంలో రత్న రాజిరెడ్డి తల్లి రాజుబాయి ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు. రాజుబాయి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## కొట్టుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు

లక్సెట్టిపేట, ఏప్రిల్ 16 : లక్సెట్టిపేట పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలు పదవి విషయమై కొట్టుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. సోమవారం సాయంత్రం 5వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వార్డు ఇన్‌చార్జిలను మున్సిపల్ ఎన్నికల తర్వాత వేయడంతో నవాబ్ అనే కార్యకర్తకు 5వ వార్డు ఇన్‌చార్జిగా అప్పటి నాయకులు పదవిని అప్పగించారు. ఎన్నికల నామినేషన్ జరుగుతున్న సమయంలో అదే వార్డుకు చెందిన కార్యకర్త ముఖ్రంజా పార్టీలో చేరాడు. వారి మధ్య పాత గొడవలు ఉన్నాయి. అయితే నవాబ్‌కు ఎవరూ పదవి ఇవ్వలేదని, తానే పదవి పేరున చలామని అవుతున్నాడని ముఖ్రంజా ఆరోపించాడు. దీంతో అక్కడే సమావేశంలో ఉన్న పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుత్తికొండ శ్రీధర్.. ముఖ్రంజాపై ఫైర్ కావడంతో పాటు చేయిచేసుకున్నట్లు సమాచారం. పదవుల కోసం కాంగ్రెస్ నేతలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఇప్పుడే ఇలాంటి గొడవలు జరుగుతున్నాయంటే రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని శ్రేణుల్లో భయం పుట్టుకున్నది. ఈ విషయం బయటకు తెలియకుండా పెద్ద నాయకులు తమదైన శైలిలో మంతనాలు జరుపుతున్నట్లు తెలిసింది.

## ఉద్యోగ మేళాకు స్పందన

ఎంపికైన విద్యార్థులతో మిమ్స్ కళాశాల యాజమాన్యం

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 16 : జిల్లా కేంద్రంలోని మిమ్స్ డ్రిగ్రీ కళాశాలలో మంగళవారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు స్పందన లభించింది. జియో, ముత్తూట్ ఫైనాన్స్, టీవీఎస్, టీఎస్ సంస్థలు ఉద్యోగ మేళ నిర్వహించగా, ఉమ్మడి జిల్లా నుంచి 250 మంది అభ్యర్థులు హాజరైనట్లు, 96 మంది ఎంపికైనట్లు టాస్క్ రీజనల్ మేనేజర్ దీపాభారాజు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస రాజు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, డైరెక్టర్ విజయ్ కుమార్, ప్లేస్‌మెంట్ కో-ఆర్డినేటర్ శ్వేత, టాస్క్ కో-ఆర్డినేటర్ రోహిత్ కుమార్, టెక్నికల్ కో-ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమర్‌నాథ్ యాత్ర వైద్య కమిటీ ఎన్నిక

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 16 : మంచిర్యాల జిల్లా నుంచి అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తులకు మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ప్రభుత్వ దవాఖానలో ప్రత్యేక వైద్యులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ హరీశ్ చంద్రా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీలో ప్రొఫెసర్ జనరల్ మెడిసిన్ వైద్యుడు మోసాఖాన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్థోపెడిక్ శ్రీధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సర్జరీ నవీన్, ఫిజియోథెరపిస్ట్ రమ్యకృష్ణ మెంబర్లుగా ఎంపికైనట్లు పేర్కొన్నారు.

# శ్రీరామనవమికి ఆలయాలు ముస్తాబు

**శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని ఆలయాలు ముస్తాబయ్యాయి. ఈ మేరకు ఆలయ కమిటీలు, నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలు, పూలదండలతో అలంకరించారు. శ్రీ సీతారాముల కల్యాణం తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు. కాగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించారు. అలాగే పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.**

మంచిర్యాల ఏసీసీ/బెల్లంపల్లి/తాండూర్/చెన్నూర్ టౌన్/మందమర్రి/బెల్లంపల్లి రూరల్, ఏప్రిల్ 16 : మంచిర్యాలలోని విశ్వనాథ స్వామి దేవస్థానం, ఏసీసీ, రాంనగర్, హైటెక్‌సిటీ, గౌతమినగర్ కోదండ రామాలయం, పాత మంచిర్యాల శివ రామాలయం, గర్మిళ్ల హనుమాన్, మంచిర్యాల రైల్వేస్టేషన్ వద్ద టెంట్లు వేసి మండపాలతో ముస్తాబు చేశారు. కల్యాణోత్సవం అనంతరం అన్నదానానికి ఏర్పాట్లు చేశారు. సాయంత్రం పట్టణాల్లోని పుర వీధులగుండ, గ్రామాల్లోని వాడవాడల్లో శోభాయాత్ర నిర్వహించనున్నారు. బెల్లంపల్లి పట్టణం ఏఎంసీ ఏరియాలోని కోదండ రామాలయం, బెల్లంపల్లి బస్తీ, కన్నాలబస్తీ, రైల్వేస్టేషన్ ఏరియాల్లోని రామాలయాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. పలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో మజ్జిగ, పులిహోర పంపిణీ చేయనున్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ దంపతులు హాజరుకానున్నారు. సీఐ అఫ్జలుద్దీన్, వన్ టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య బందోబస్తును నిర్వహించనున్నారు. తాండూర్ మండలం మాదారంలోని కోదండరామాలయం, ఐబీ కేంద్రంలోని భక్తాంజనేయ శివపంచాయతన దేవాలయం, తాండూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో, కిష్టంపేట, కొత్తపల్లి, రేపల్లెవాడ ఆంజనేయస్వామి, అచ్చలాపూర్, రేచిని ఏరియాల్లోని ఆలయాల్లో వేడుకలు నిర్వహించనున్నారు. అన్నదానం, తీర్థప్రసాదాల వితరణ ఉంటుందని ఉత్సవ కమిటీల నిర్వాహకులు తెలిపారు. చెన్నూర్ పట్టణంలోని అయ్యప్ప స్వామి, రౌండ్ హనుమాన్ ఆలయంలో మధ్యాహ్నం అన్నవితరణ, పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో కీ.శే.మల్లప్ప సుధ ప్రీత్యర్థం వారి సోదరులు పులి చంద్రశేఖర్, కిషోర్ మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ నిర్వహించనున్నారు. జగన్నాథ ఆలయంలో కల్యాణోత్సవం, అయ్యప్ప స్వామి ఆలయం నుంచి శోభాయాత్ర నిర్వహించనున్నారు. మందమర్రి పట్టణంలోని మూడో జోన్‌లో గల శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి, పాలచెట్టు ఏరియాలోని శ్రీపంచముఖి ఆంజనేయస్వామి, యాపల్ ఏరియాలోని శ్రీకోదండ రామాలయం, రామన్‌కాలనీలోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి, మారుతీనగర్‌లోని హనుమాన్ ఆలయాల్లో కల్యాణ వేడుకలను నిర్వహించనున్నారు. మంగళవారం ప్రత్యేక పూజలు, భజనలతో పాటు ఎదురుకోళ్ల కార్యక్రమాలు నిర్వహించారు. బెల్లంపల్లి మండలం శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవిశ్రీరాములు ఆధ్వర్యంలో పూజారి సతీశ్ వేద మంత్రోచ్చరణల నడుమ దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు మంగళవారం పాలపొరక నిర్వహించారు. అలాగే కల్యాణోత్సవానికి ఏర్పాట్లు చేశారు. సభ్యులు అభినవ సంతోష్‌కుమార్, బావండ్లపల్లి గోపి, జిల్లపల్లి వెంకటస్వామి, భక్తులు పాల్గొన్నారు.

మంచిర్యాల ఏసీసీ : ముస్తాబైన పాత మంచిర్యాలలోని శివరామలింగేశ్వర ఆలయం

ఆసిఫాబాద్ టౌన్ : ముస్తాబైన శ్రీ కోదండ రామాలయం

**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..**

ఆసిఫాబాద్ టౌన్/వాంకిడి/రెబ్బెన, ఏప్రిల్ 16 : జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం వేడుకలకు ముస్తాబైంది. మధ్యాహ్నం 11:57 కల్యాణోత్సవం జరుగనున్నది. సీతా రాములకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. ఆసిఫాబాద్ పట్టణంలోని మురళి గౌడ్ నివాసం నుంచి సీతారామచంద్ర మూర్తుల ఉత్సవ విగ్రహాలను అత్యంత వైభవోపేంతంగా భక్తులు, హనుమాన్ దీక్షాపరులు శోభాయాత్రగా తీసుకురానున్నారు. వాంకిడి మండలం బంబారలోని రామ్మన్న వాగు సమీపంలో గల రామాలయంలో ఆంజనేయ యూత్ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం ఉంటుందని తెలిపారు. రబ్బెన మండలం లోని శ్రీ కోదండ రామాలయంలో వేడుకలు నిర్వహించనునానరు. ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది.

# కేటీఆర్ సభకు తరలిన నాయకులు

బెజ్జూర్, ఏప్రిల్ 16 : ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ సభకు మంగళవారం మండల బీఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. ఉమ్మడి ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపుకోసం కృషి చేస్తమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పంద్రం పుష్పలత, ఆదివాసి సంఘాల నాయకులు సోయం చిన్నయ్య, నాయకులు ఖాజా సమీయుద్దీన్, సామల రాజన్న, రౌతు లచ్చయ్య, మెర్గు రమేష్, అశోక్, శ్రీశైలం ఉన్నారు.

**రెబ్బెన నుంచి..**

రెబ్బెన, ఏప్రిల్ 16 : రెబ్బెన మండలం నుంచి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, నాయకులు పల్లె రాజేశ్వర్‌రావు, దుర్గరావు, అజయ్‌జైస్వాల్, దోమల వెం కన్న, పందిర్ల మధునయ్య, జుమ్మిడి అనందరావు, ఇంగు మల్లేశ్, భీమేశ్, పేర పోశయ్య, దుర్గం తిరుపతి, కస్తూరి మహేశ్, తిరుపతి లతో పాటు పలువురు ఉన్నారు.

బెజ్జూర్ నుంచి బయల్దేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

రెబ్బెన : ఆదిలాబాద్‌లో ఎంపీ అభ్యర్థి అత్రం సక్కుతో నాయకులు

కంకర మట్టి చదును చేసిన రోడ్డు

నమస్తే ఎఫెక్ట్

## రోడ్డుకు మరమ్మతులు చేయాలి

కాగజ్‌నగర్, ఎప్రిల్ 16: కాగజ్‌నగర్ పట్టణంలోని త్రినేత్ర శివాలయం సమీపంలో పైపు లైను పనుల కోసం రోడ్డు 'తవ్వారు..వదిలేశారు' అనే కథనం మంగళవారం నమస్తేతెలంగాణలో ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించి రోడ్డుపై వదిలేసిన మట్టి, సీసీ రోడ్డు రాళ్లను జేసీబీ సాయంతో తొలగించారు. అయితే పూర్తిస్థాయిలో తొలగించాలని, తవ్విన సీసీ రోడ్డుకు మరమ్మతులు చేయాలని, రోడ్డుపై వదిలేసిన కంకరను చదును చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 16 : ఆటో ఓనర్లు, డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రవి కుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని రామ రాజేశ్వరి కాంప్లెక్స్‌లో మంగళవారం ఆటో యూనియన్ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల ఆటో ఓనర్లు, డ్రైవర్ల కుటుంబ పోషణ భారమైందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 50 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. రూ.12 వేల జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలపై 24న తహసీల్దార్‌కు, 26న కలెక్టర్, 28న ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించనున్నట్లు తెలిపారు. జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి దార మధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపెల్లి శ్రీనివాస్, పొట్ట మధూకర్, పోలం రాజ్‌కుమార్, సుద్దాల రాజు, చల్ల విక్రమ్, పులి రాజేందర్ గౌడ్, కోల రాజ గౌడ్, కట్ట రామ్ కుమార్, మేడి రాజు, షఫీ, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, అంజన్న, ఆవుల సుధాకర్, హాబీ ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన

జన్నారం, ఏప్రిల్ 16 : మండలంలోని ఇందన్‌పెల్లి, మొర్రిగూడ, దేవునిగూడ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ మోతీలాల్ పరిశీలించారు. నాణ్యమైన ధాన్యం సేకరించి, మిల్లులకు పంపించాలని డీఆర్డీఏ, ఐకేపీ సిబ్బందికి సూచించారు. తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, అర్ఐ బానుచందర్, ఏపీఎం బుచ్చన్న, సెంటర్ ఇన్‌చార్జీలు మహేందర్, సరోజన, సునీత, రమేశ్, సుధాకర్, సత్యం, రైతులు పాల్గొన్నారు.

## అంకుసాపూర్‌కు ఆంక్షలు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 16 : కాగజ్‌నగర్ మండలం అంకుసాపూర్ గ్రామానికి రాత్రి వెళ్లడానికి అటవీ శాఖ అధికారులు కొన్ని ఆంక్షలు విధించారు. సోమవారం రాత్రి కాగజ్‌నగర్ ఎఫ్ఆర్‌వో రమాదేవి మాట్లాడుతూ కాగజ్‌నగర్ రేంజ్ పరిధిలోని అంకుసాపూర్, నార్లపూర్, నందిగామ గ్రామాల శివారు అటవీ ప్రాంతంలో వైల్డ్ లైఫ్, పులుల కదలిక ఉన్నందున ఈ గ్రామాలకు సాయంత్రం 6 నుంచి ఉదయం 6 గంటల వరకు వాహనాలకు ఆంక్షలు విధించినట్లు తెలిపారు. బైకులు యథావిధిగా అనుమతించినప్పటికీ హెవీ వెహికిల్స్, ఫోర్ వీల్లర్ వాహనాలకు అనుమతులు ఇవ్వడం లేదన్నారు.

## టీబీజీకేఎస్ సభ్యత్వ నమోదు

రెబ్బెన, ఏప్రిల్ 16 : బెల్లంపల్లి ఏరియాలోని ఖైరగూడ ఓసీపీలో మంగళవారం టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పలువురికి సభ్యత్వ నమోదు రసీదులు అందించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఫిట్ కార్యదర్శి కార్నాథం వెంకటేశం, నాయకులు మారిన వెంకటేశ్వర్లు, గజెల్లి చంద్రశేఖర్, ఓరం కిరణ్, మోరే సత్యనారాయణ, శ్యాంసుందర్, దాసరి బాబు రావు, దుంపల బాపు, కొయ్యడ శ్రీనివాస్, మారిన చందర్, రాజమౌళి, బిక్షపతి, రాజేశం, మల్లేశ్, దుస్స శ్రీనివాస్, తోట మధు, భాగ్యలక్ష్మి లతో పాటు పలువురు ఉన్నారు.

## వాగులో మునిగి మత్స్యకారుడి మృతి

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 16 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బెస్తవాడకు చెందిన నగోసె శంకర్ (27) మంగళవారం ఉదయం గుండిగూడా వాగులోకి చేపలు పట్టడానికి వెళ్లి, ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందాడని పట్టణ సీఐ సతీష్ తెలిపారు. శంకర్ భార్య సురేఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

దహెగాం, ఏప్రిల్ 16 : మండలంలోని వివిధ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించినట్లు తహసీల్దార్ కవిత, ఎంపీడీవో రాజేందర్ తెలిపారు. గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించి అవసరమన్న పనులను త్వరగా పూర్తిచేయాలని సదరు అధికారులకు సూచించారు. సెక్టోరల్ అధికారులు వంశి కృష్ణ,మహేందర్,ఆర్ఐ సృతి, నాగభూషన్ పాల్గొన్నారు.

**కౌటాలలో..**

కౌటాల, ఏప్రిల్ 16 : మండలంలోని అన్ని గ్రామాలల్లో గల పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ పుష్పలత పరిశీలించారు. ఆమె వెంట సెక్టోరల్ అధికారి ఆత్మరాం, బీఎల్‌వోల సూపర్‌వైజర్‌లు దేవేందర్, దిలీప్, శ్రీకాంత్ ఆయా గ్రామాల కార్యదర్శులు, ఉన్నారు.

లింగాపూర్, ఏప్రిల్ 16: లింగాపూర్, కొత్తపల్లి, పిక్లా తాండ, మామిడిపల్లి, కంచన్‌పల్లి పోలింగ్ బూత్‌లను మండలాధికారులు పరిశీలించారు. మండలంలో 17 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశామని, బీఎల్ఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఎంపీవో ఉమర్ షరీఫ్, ఆర్ఐ ప్రకాశ్, కార్యదర్శి ప్రేం పాల్గొన్నారు.

## డీజేలు నడుపవద్దు

వేమనపల్లి, ఏప్రిల్ 16 : అనుమతి లేకుండా డీజేలను వినియోగించినా, డీజేలతో ప్రజలకు ఇబ్బందులు కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ హెచ్చరించారు. నీల్వాయి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం మండలంలోని డీజే ఓనర్లు, ఆపరేటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రాత్రి 10 గంటల్లోపు డీజే బంద్ చేయాలని సూచించారు. అనంతరం నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.లక్ష పూచీకత్తుపై ఏడాది కాలానికి డీజే ఓనర్లు, ఆపరేటర్లను బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## మండల సమావేశం వాయిదా

హాజీపూర్, ఏప్రిల్ 16 : మండల సర్వ సభ్య సమావేశాన్ని కోరం లేక వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ మందపెల్లి స్వర్ణలత ప్రకటించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశానికి ఇద్దరు ఎంపీటీసీలు, మండల అధికారులు హాజరయ్యారు. అరగంట సమయం పొడిగించినా, సభ్యులు రాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఎంపీడీవో మధుసూదన్, కార్యాలయ సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి, ఎంపీటీసీలు, అధికారులు ఉన్నారు.

## ఒకే చోట ఓటు హక్కును వినియోగించుకోవాలి

కెరమెరి, ఏప్రిల్ 16 : ఒకేసారి ఓటు హక్కు వినియోగించుకోవాలని , రెండు చోట్ల రెండు సార్లు ఓటు వేయడం చట్ట రీత్యా నేరమని, అలాంటి కార్యకలపాలకు పాల్పడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు హెచ్చరించారు. మండల సిబ్బంది మంగళవారం సరిహద్దు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. మహారాష్ట్రలో 19న, జిల్లాల్లో మే 13న పోలింగ్ జరుగనున్నది. ఈ నేపథ్యంలో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేష్ వనపల్లి మండలాధికారులతో సమావేశం నిర్వహించి, స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

భీమారం, ఏప్రిల్ 16 : పోలంపల్లి పంచాయతీ పరిధి తాళ్లగూడెం గ్రామానికి చెందిన అనపర్తి తిరుపతి (47) పోలంపల్లి శివారు ప్రాంతంలోని పొలం గట్టుమీద నడుచుకుంటూ వెళ్తూ కాలు జారీ పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫర్మర్‌పై పడ్డాడు. దీంతో విద్యుదాఘాతంతో అక్కడిక్కడే మృతిచెందాడు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాములు తెలిపారు. తిరుపతికి ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు.

## ప్రతి కూలీకి పని కల్పించాలి

వేమనపల్లి, ఏప్రిల్ 16 : ప్రతి కూలీకి ఉపాధి పని కల్పించాలని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎంపీవో శ్రీపతి బాపురావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ప్రవీణ్, ఏపీవో సత్యప్రసాద్, ఏఈ నరేశ్, ఈసీ మధూకర్, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**

By this deed I, the under Signed **PRAVEEN KUMAR S/o. PRAKASH** R/o. H.No.2-3-101, Marwadigally, Bhainsa (Vg), R/m Bhainsa, Dist. Nirmal, 504106 T.S. have changed my name to **MHAISEKAR PRAVEEN KUMAR S/o. PRAKASH RAO** for all future purpose.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## తాగునీటి సమస్య లేకుండా చూడాలి

వేమనపల్లి, ఏప్రిల్ 16 : ఎండలు ఎక్కువగా ఉన్నందున మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యలేకుండా చూడాలని బెల్లంపల్లి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఎంపీవో బాపురావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేష్‌తో కలిసి మంగళవారం నీల్వాయి, ముల్కలపేట గ్రామాల్లోని ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకులు, చేతి పంపులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అశోక్, సురేశ్ పాల్గొన్నారు.

## సింగరాయిపేటలో కార్డెన్ సెర్చ్

జన్నారం, ఏప్రిల్ 16 : టీఎస్ఎస్‌పీ ఫోర్స్‌తో ఎస్ఐ రాజ వర్ధన్ ఆధ్వర్యంలో సింగరాయిపేటలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని, గంజాయి, గుడుంబా, దేశీదారు విక్రయించవద్దని సూచించారు.

## యాసంగి పంట దిగుబడి అంచనా

జన్నారం, ఏప్రిల్ 16 : మంచిర్యాల ఉప గణాంక అధికారి మూర్తి ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపేటలో రైతు సత్తన్నకు చెందిన పొలంలో యాసంగి పంట దిగుబడిని అంచానా వేశారు. ఎకరం వరిలో 16 నుంచి 18 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కార్యాలయ ఉపగణాంక అధికారి శివకుమార్, తహశీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఏవో సంగీత, విస్తరణాధికారి సయ్యద్ అక్రముల్లా, రైతులు పాల్గొన్నారు.

## ఇన్సెంటివ్ చెల్లించాలి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 16 : శ్రీరాంపూర్ ఓసీపీ కార్మికులందరికీ ఇన్సెంటివ్ చెల్లించాలని గుర్తింపు కార్మిక సంఘం నాయకులు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా ఆధ్వర్యంలో కార్మికులు ఓసీపీపై ధర్నా చేశారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, బద్రి బుచ్చయ్య, పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న, నాయకులు నర్సింగారావు, అఫ్రోజ్‌ఖాన్, దాడి రాజయ్య, నాగేశ్వర్‌రావు, సత్తయ్య, గండి సతీశ్, రాజమౌళి, మల్లెత్తుల శ్రీనివాస్, ఆకుల బాపు, శంకర్, సత్యనారాయణ, ఆడెపు సురేశ్, నర్సింగ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల తనిఖీ

కెరమెరి, ఏప్రిల్ 16 : మండలంలోని మోడీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఎంఈవో కుడ్మెత సుధాకర్ సందర్శించి గోదాంతో పాటు పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ కేజీబీవీలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి మీనా, సిబ్బందితో పాటు విద్యార్థులు ఉన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

కాగజ్‌నగర్, ఏప్రిల్ 16: పట్టణంలో అక్రమ రేషన్ బియ్యం దందా జోరుగా కొనసాగుతుంది. రైల్వే స్టేషన్ రోడ్డు తైబానగర్‌కాలనీలో సీఐ శంకరయ్య మంగళవారం 18 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. బియ్యం తరలించడానికి యత్నించిన కుక్క రాజేశ్, రాజిఖ్ రెహమాన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అవగాహన

తాండూర్, ఏప్రిల్ 16 : కొత్తగా ఎన్నికైన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఛైర్ పర్సన్ వీవోలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎంపీడీవో పీ శ్రీనివాస్ అధ్యక్షతన తాండూర్ జడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం అవగాహన నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టాల్సిన పది రకాల పనులను వివరించారు. సెక్టోరల్ అధికారి సత్యనారాయణమూర్తి, ఎంఈవో వాసాల ప్రభాకర్, మండల నోడల్ ఆఫీసర్ మల్లేశం, ఏఈ విష్ణు, మండల సమాఖ్య అధ్యక్షురాలు చంద్రకళ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వీవోలు, మండల విద్యా వనరుల కేంద్రం సీసీవో, సీఆర్పీలు పాల్గొన్నారు.

**చెన్నూర్‌లో..**

చెన్నూర్ టౌన్, ఏప్రిల్ 16 : కలెక్టర్ ఆదేశానుసారం చెన్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎం మోహన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో ఎండీ అజ్మత్ అలీ, ఎంఈవో కొమ్మెర రాధాకృష్ణమూర్తి, ఐకేపీ ఏపీఎం ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

**కాసిపేటలో..**

కాసిపేట, ఏప్రిల్ 16 : కాసిపేట తెలంగాణ మోడల్ స్కూల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలపై అవగాహన సదస్సును మండల నోడల్ ఆఫీసర్ రాథోడ్ రమేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఏపీఎం వెంకటేశ్వర్లు, ఎంపీవో నాగరాజు, ఏఈ సాయికృష్ణ, కాంప్లెక్స్ హెచ్ఎంలు సాంబమూర్తి, సుధాకర్ నాయక్, మోడల్ ప్రిన్సిపాల్ అందె నాగ మల్లయ్య, హెచ్ఎం నెన్నెల లచ్చన్న, హెచ్ఎంలు, వీవోలు, సీసీవో రాంబాబు, సీఆర్పీలు పాల్గొన్నారు.

**దండేపల్లిలో..**

దండేపల్లి, ఏప్రిల్ 16 : దండేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ఆయా పాఠశాలల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో ప్రసాద్, ఎంఈవో రవీందర్, ఎంపీవో శ్రీనివాస్, ఏఈ రాజేశ్వర్‌సింగ్, ఏపీఎం బ్రహ్మయ్య, సీఆర్పీ నర్సయ్య, పాఠశాలల హెచ్ఎంలు ఉన్నారు.

**చెన్నూర్‌లో..**

చెన్నూర్, ఏప్రిల్ 16 : చెన్నూర్ మున్సిపల్ కార్యాలయంలో హెచ్ఎంలు, మహిళా సంఘాల సభ్యులతో కమిషనర్ గంగాధర్ సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో ఏంఈవో రాధాకృష్ణ మూర్తి, మున్సిపాలిటీ ఇంజినీర్ సాయికిరణ్ పాల్గొన్నారు.

**జైపూర్‌లో..**

జైపూర్, ఏప్రిల్ 16 : మండల కేంద్రంలోని మహిళా భవన్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఏఈ ట్రాన్స్‌కో మనోహర్, అధికారులు పాల్గొన్నారు.

**భీమారంలో..**

భీమారం, ఏప్రిల్ 16 : భీమారంలో వీవోలు, ఉపాధ్యాయులు, వీవో సంఘాల అధ్యక్షులు, ఆర్‌అండ్‌బీ ఏఈలతో ఎంపీడీవో రాధ రాథోడ్ సమావేశం నిర్వహించారు. ఎంపీవో త్రియంబకేశ్వర్, జడ్పీ పాఠశాల ప్రిన్సిపాల్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు 300 అందించాలి

భీమారం, ఏప్రిల్ 16 : ఉపాధి కూలీలకు రూ.300 అందించాలని, పని దినాలు కల్పించాలని డీఆర్డీవో కిషన్ సూచించారు. ఖాజీపల్లి, నర్సింగాపూర్, భీమారం నర్సరీలను మంగళవారం ఆయన పరిశీలించారు. సందర్భంగా రానున్న పార్లమెంట్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల్లో అందరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అటవీలో కందకాలు ఎక్కుశాతం తవ్వాలని, భూగర్భ జలాల నిల్వలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన డీఆర్డీవోను సిబ్బంది సన్మానించారు. అడిషనల్ డీఆర్డీవో దత్తరామ్, ఎంపీడీవో రాధ రాథోడ్, ఏపీవో జీనత్ పాల్గొన్నారు.

## ఫేయిర్‌వెల్ డే

మందమర్రి రూరల్, ఏప్రిల్ 16 : అందుగులపేట శివారులోని సాయిమిత్ర గార్డెన్స్‌లో వివేకవర్ధిని డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఫెయిర్‌వెల్ డే వేడుకలు నిర్వహించారు. జబర్దస్త్ వెంకీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేసిన మిమిక్రీ హాస్యాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

జైపూర్, ఏప్రిల్ 16 : కుందారం జడ్పీ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ, కాగజనగర్ డివిజనల్ మేనేజర్ శ్రావణి భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. తన తల్లి వెంకటనర్సమ్మ కోరిక మేరకు సొంత ఖర్చులతో పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల, బెల్లంపల్లి రేంజ్‌ల ప్లాంటేషన్ మేనేజర్లు జీ సురేశ్ కుమార్, వీ సునిత, ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ రామకృష్ణ, ఉపాధ్యాయులు స్వరూపారాణి, శోభ, సుజాత, లక్ష్మణ్ రావ్, లక్ష్మణ్, బీ శ్రీనివాస్, సీ శ్రీనివాస్, మధ్యాహ్న భోజన సిబ్బంది రాజక్క, మల్లక్క పాల్గొన్నారు.

# మాల ధరిస్తే అనుమతించరా?

- కన్నెపల్లి మదర్ థెరిసా పాఠశాల యాజమాన్యంపై హనుమాన్ భక్తుల ఆగ్రహం
- స్కూల్ కిటికీలు, పూల కుండీలు, మదర్ థెరిసా విగ్రహం ధ్వంసం
- డీసీపీ, ఏసీపీ హామీతో ఆందోళన విరమణ



పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న హనుమాన్ స్వాములు

దండేపల్లి, ఏప్రిల్16 : హనుమాన్ మాల ధరించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం తరగతి గదిలోకి అనుమతించకపోవడం వివాదాస్పదమైంది. వివరాలు ఇవి.. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కన్నేపల్లి మదర్ థెరిసా పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్, విద్యాదిత్యా, దీవెన్ హనుమాన్ దీక్ష స్వీకరించారు. సోమవారం వార్షిక పరీక్షలు జరుగుతున్నందున మాలలోనే పరీక్షలకు హాజరయ్యారు. దీంతో పాఠశాల యాజమాన్యం విద్యార్థులను యూనిఫాంతో పంపించాలని తల్లిదండ్రులకు సమాచారం అందించింది. తిరిగి మంగళవారం విద్యార్థులతో కలిసి పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు ఈ విషయమై యాజమాన్యాన్ని నిలదీశారు. హనుమాన్ భక్తులు, వివిధ రాజకీయ పార్టీలకు, హిందువాద సంఘాలకు సమాచారమందడంతో వారు పెద్ద సంఖ్యలో చేరుకొని ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పాఠశాల కిటికీలు, పూల కుండీలు, పాఠశాల ఎదుట ఉన్న మదర్ థెరిసా విగ్రహం ధ్వంసమయ్యాయి. సీఐ నరేందర్, ఎస్ఐ స్వరూప్‌రాజ్ భక్తులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా.. ఫలితం లేక పోయింది. ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఆందోళన మధ్యాహ్నం వరకు కొనసాగింది. మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్, ఏసీపీ అశోక్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో హనుమాన్ భక్తులు ఆందోళన విరమించారు. మండల విద్యాధికారి పాఠశాలకు షోకాజ్ నోటీస్ అందజేశారు. అనంతరం మేనేజర్ జైసన్, ప్రిన్సిపాల్ జోబి, ఫాదర్ షైన్ క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. కార్యక్రమంలో డీసీపీ అశోక్‌కుమార్, ఏసీపీ రవికుమార్, మంచిర్యాల, రూరల్, లక్షెట్టిపేట సీఐలు నరేందర్, బన్సిలాల్, అశోక్, లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్, మంచిర్యాల ఎస్ఐలు ఉన్నారు.